క్లుప్తంగా

శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

బద్వేలు అర్బన్ : శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని ప్రముఖ శైవక్షేత్రాలతోపాటు ప్రకాశం జిల్లాలోని నారాయణ స్వామిమఠానికి బద్వేలు ఆర్టీసీ డిపో నుంచి 33 ప్రత్యేక బస్సు సర్వీసులను నడపనున్నట్లు ఆర్టీసీ డీఎం జె.శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7 నుంచి 9వ తేదీ మధ్యాహ్నం వరకు సర్వీసులు నడుస్తాయని, ఇందులో లంకమల క్షేత్రానికి 22, బ్రహ్మంగారిమఠానికి 4, మల్లెంకొండకు 4, నారాయణ స్వామిమఠానికి పోరుమామిళ్ల స్టాండ్ నుంచి 3 బస్సులు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు.

వసతులు కల్పించాలి

ప్రొద్దుటూరు : మండలంలోని అమృతానగర్‌లో మౌలిక వసతులు కల్పించాలని సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ 2008, 2018లో ప్రభుత్వం పేదలకు అమృతానగర్‌లో ఇళ్ల పట్టాలు ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో హరి, వెంకటేష్, నరసింహారెడ్డి, శంకర్ రావు, హసీనా, గోవిందమ్మ, సరస్వతి, సుబ్బమ్మ, జయమ్మ, నరసింహా, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వరం.. అగ్రి టెస్ట్ ల్యాబ్

అట్లూరు : ఆధునిక పరిజ్ఞానం వైపు అడుగులు వేస్తున్న వ్యవసాయానికి అగ్రి టెస్టు ల్యాబ్ వరంలాంటిదని బద్వేలు వ్యవసాయ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.నాగరాజు పేర్కొన్నారు. బద్వేలు అగ్రి టెస్టు ల్యాబ్‌ను ఆయన సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బద్వేలు, పోరుమామిళ్ల వ్యవసాయ డివిజన్ పరిధిలోని 9 మండలాలకు సంబంధించి రైతులు విత్తనాలు, ఎరువులు కల్తీ, నకిలీల బారిన పడకుండా 2021లో బద్వేలులోని రూ.65 లక్షల వ్యయంతో అగ్రిల్యాబ్ నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ వ్యవసాయ అధికారి మాధురి, జూనియర్ అనలిస్టులు రవీంద్రారెడ్డి, అరుణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మైదుకూరు విద్యార్థుల ప్రతిభ

మైదుకూరు : బద్వేలులో ఆదివారం ముగిసిన నాలుగో సీనియర్ పురుషులు, మహిళల అంతర్ జిల్లాల జంప్ రోప్ పోటీల్లో మైదుకూరు జిల్లా పరిషత్ బాయ్స్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. ఆంధ్రప్రదేశ్ జంప్ రోప్ అసోసియేషన్ నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థులు హరీష్, నవీన్‌కుమార్, అబ్దుల్ ముబారక్, ఆసిన్, చషిత, మహమ్మద్ బాషా, ఆరీఫ్, షరీఫ్ పతకాలను సాధించారు. నవీన్ కుమార్, హరీష్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సోమవారం జెడ్పీ బాయ్స్ హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను హెడ్మాస్టర్ రమాదేవి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఈ-పంట నమోదుతో ఎన్నో ప్రయోజనాలు

గోపవరం : ఈ-పంట నమోదుతో రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని మండల ప్రత్యేకాధికారి ఎం.నాగరాజ పేర్కొన్నారు. సోమవారం గోపవరం రైతుభరోసా కేంద్రంలో ఈ-పంట నమోదుపై సోషల్ ఆడిట్ గ్రామసభ నిర్వహించారు. ఆర్బీకే పరిధిలో రైతులు సాగు చేసిన వివిధ పంటలకు సంబంధించి నమోదైన ఈ-పంట జాబితాను ప్రదర్శించారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్లను మ్యాపింగ్ చేయాలి

ప్రొద్దుటూరు : పార్టీ ఆదేశాల మేరకు ప్రతి వార్డులో, గ్రామంలో ఓటర్లను మ్యాపింగ్ చేయాల్సిన అవసరం ఉందని జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం కల్లూరు గ్రామంలో ఇంటింటికీ తిరిగి 264వ పోలింగ్ బూత్‌కు సంబంధించిన ఓటర్లను మ్యాపింగ్ చేశారు. కార్యక్రమంలో బూత్ ప్రెసిడెంట్ ఎం.నరేంద్రారెడ్డితో పాటు సుబ్రహ్మణ్యం, ఆదిశేషారెడ్డి పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా గుడిసెలను తొలగించుకోండి

గోపవరం : మండలంలోని పి.పి.కుంట జగనన్న లేఅవుట్‌లో అక్రమంగా వేసిన గుడిసెలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని తహసీల్దారు రోశన్న గుడిసెవాసులను హెచ్చరించారు. సోమవారం రెవెన్యూ సిబ్బందితో కలిసి.. జగనన్న లేఅవుట్‌లో వేసిన గుడిసెలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి ఇప్పటి వరకు ఇల్లు లేని పేదలకు జగనన్న ప్రభుత్వంలో స్థలం ఇచ్చి ఇల్లు కట్టిస్తున్నామని, ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి స్థలాలు కేటాయిస్తామని తెలిపారు. త్రహసీల్దారు వెంట ఆర్ఐ అమర్‌నాథ్ రెడ్డి, వీఆర్‌ఓ వెంకటేశ్వర్లు, సర్వేయర్ శివకుమార్, సిబ్బంది ఉన్నారు.

తాగునీటి సౌకర్యం కల్పించండి

మైదుకూరు : పట్టణంలోని సుందరయ్యనగర్ కాలనీలో తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. సీపీఎం మండల కార్యదర్శి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

7న మండల మీట్

మైదుకూరు : మైదుకూరు మండల సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 7న నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ ఫజుల్ రహిమాన్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ఈ సమావేశంలో అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొనాలని కోరారు.

మేలు చేసిన సీఎం జగన్‌ను ఆదరించండి

- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి


సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు పొందిన లబ్ధిని మహిళకు వివరిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

మైదుకూరు : కుల మతాలు, పార్టీలను చూడకుండా ప్రతి కుటుంబానికి మేలు చేసిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఆదరించాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. మైదుకూరు మండలంలోని ఆదిరెడ్డిపల్లె పంచాయతీలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలోని ఆదిరెడ్డిపల్లె, ఎస్సీ కాలనీ, ముదిరెడ్డిపల్లె, ఎస్సీ కాలనీ, సుగాలి తండా, ముసలినాయనపల్లె గ్రామాల్లో ఇంటింటికీ తిరిగారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధిని వివరిస్తూ రూపొందించిన బుక్‌లెట్లను అందజేసి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో ప్రజల కష్ట, నష్టాలను గమనించిన వైఎస్ జగన్ అధికారంలోకి రాగానే అనేక సంక్షేమ కార్యక్రమాలను, పథకాలను రూపొందించి.. అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను 90 శాతానికిపైగా నెరవేర్చిన ఏకైక సీఎం జగన్ అన్నారు. ముసలినాయనపల్లె, ఆదిరెడ్డిపల్లె, ముదిరెడ్డిపల్లె, తండాలో.. తమకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి జరిగిందని ప్రజలు ఎమ్మెల్యే వద్ద సంతోషం వ్యక్తం చేశారు. ముదిరెడ్డిపల్లెకు చెందిన అబ్దుల్ రజాక్ అనే వ్యక్తి ఆసరా, విద్యా దీవెన, పంటల బీమా, సున్నా వడ్డీ, రైతు భరోసా, ఇంటి స్థలం, ఇల్లు తదితర పథకాలతో రూ.7.24 లక్షలు లబ్ధి చేకూరినట్టు ఎమ్మెల్యేకు తెలిపారు. గనిమిరెడ్డి ఓబయ్య, తనకు వివిధ పథాకల ద్వారా రూ.1.76 లక్షల లబ్ధి చేకూరినట్టు వివరించారు. పడుచూరి గురుప్రసాద్, ఆసరా, అమ్మ ఒడి, డ్వాక్రా, సున్నా వడ్డీ తదితర పథకాల ద్వారా రూ.2.51 లక్షల లబ్ధి చేకూరిందని సంతోషం వ్యక్తం చేశారు. ఎదుర్ల గుర్రమ్మ, విద్యాదీవెన, పంటల బీమా, ఆసరా, వసతి దీవెన, కాపు నేస్తం, పింఛన్, రైతు భరోసా తదితర పథకాల ద్వారా తనకు రూ.2.12 లక్షల లబ్ధి చేకూరిందని ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.

సమస్యలపై వినతులు

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆదిరెడ్డిపల్లె పంచాయతీలోని ప్రజలు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి దృష్టికి సమస్యలను తీసుకొచ్చారు. ఆదిరెడ్డిపల్లె ఎస్సీ కాలనీలో కొత్తగా ఇళ్లు కట్టుకున్న వీధికి రోడ్డు వేయాలని, తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని ఎమ్మెల్యేను కోరగా, ఆ వీధిలో వెంటనే మట్టి రోడ్డు వేయాలని, తాగునీటి సౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముదిరెడ్డిపల్లె ఎస్సీ కాలనీలో తమ పొలాల్లో వేసిన బోర్లకు విద్యుత్ సౌకర్యం, రస్తా సౌకర్యం కల్పించాలని కోరారు. డప్పు కళాకారులకు పింఛన్లను మంజూరు చేయించాలని, శ్మశాన వాటికకు స్థలం ఇప్పించాలని ఎమ్మెల్యేను కోరారు. ఆయన వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

ప్రారంభోత్సవాలు, భూమి పూజలు

ఆదిరెడ్డిపల్లె ఎస్సీ కాలనీలో రూ.5 లక్షలతో వేసిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ప్రారంభించారు. అదే కాలనీలో శ్మశాన వాటికకు రూ.లక్షతో వేయనున్న రహదారికి ఆయన భూమిపూజ చేశారు. పంచాయతీలోని ముసలినాయనపల్లెలో జిల్లా మినరల్ ఫండ్స్ నిధులు రూ.15 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి భూమి పూజ చేశారు.

బాధితులకు ఆర్థిక సాయం

ఆదిరెడ్డిపల్లె పంచాయతీలోని ముదిరెడ్డిపల్లె ఎస్సీ కాలనీకి చెందిన గార్లెళ్ల లక్ష్మీనరసయ్య అనే డోజర్ డ్రైవర్ రెండు నెలల కిందట రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతని భార్య సుమతికి ఎమ్మెల్యే రూ.20 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఆమె నలుగురు పిల్లల్లో నాలుగో తరగతి చదువుతున్న అంజలిని వనిపెంట గురుకుల పాఠశాలలో చేర్పిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా సుగాలి తండాలోని కృష్ణ నాయక్ భార్య బుక్కే సాలమ్మ ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతుండగా ఆమెకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.10 లక్షల ఆర్థిక సాయం చెక్కును ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు శెట్టి శ్రీనివాసులు, వీరభద్రుడు, పోతులూరు, వెంకటేష్, ఏసోబు, రాజా, సర్పంచ్‌లు బండి నాగేంద్ర, బుక్కే లక్ష్మీదేవి, అన్నలూరును, గౌస్ లాజం, ఎంపీటీసీ ఇర్షాద్, గోపాల్, బండి మల్లి, గురుమూర్తి, మాజీ ఎంపీటీసీ నరసింహా నాయక్, కృష్ణ నాయక్, మాజీ సర్పంచ్ లెక్కల శివప్రసాద్‌రెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ మదీన దస్తగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, మండల కన్వీనర్ గల్లా నరసింహారెడ్డి, సచివాలయాల కన్వీనర్ బండి నాగేంద్రప్రసాద్, వైస్ ఎంపీపీ రఘురామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇడగొట్టు శేషు, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలూరి నాగార్జున రెడ్డి, సీహెచ్‌సీ సభ్యుడు అమర్నాథ్ రెడ్డి, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల పంపిణీ

మైదుకూరు మున్సిపాలిటీలో ఇంటి స్థలాలు పొందిన మహిళలకు మంగళవారం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను పంపిణీ చేయనున్నట్టు మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక డీసీఎల్ కల్యాణ మండపంలో నిర్వహించే కార్యక్రమంలో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, మహిళలకు ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను పంపిణీ చేస్తారని ఆయన పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ప్రొద్దుటూరు కల్చరల్ : ప్రభుత్వ సాయంతో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఉచితంగా అడ్మిషన్లు పొందేందుకు ఈ నెల 5వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓలు సావిత్రమ్మ, శోభారాణి సోమవారం తెలిపారు. ఒకటో తరగతిలో మాత్రమే అడ్మిషన్లు ఉంటాయని, ఆ తర్వాత పై తరగతులకు కొనసాగుతారని వారు పేర్కొన్నారు. ఆర్‌టీఈ చట్టం ప్రకారం రిజిస్టర్ అయిన ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్, సీడబ్ల్యూఎస్ఎన్ వర్గాలకు కేటాయిస్తారని వివరించారు. 2018 ఏప్రిల్ 1 నుంచి 2019 మార్చి 31 మధ్య జన్మించిన పిల్లలు సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ పాఠశాలల్లో ప్రవేశాలకు అర్హులని, స్టేట్ సిలబస్ పాఠశాలల్లో ప్రవేశానికి 2018 జూన్ 1 నుంచి 2019 జూన్ 30 మధ్య జన్మించిన వారై ఉండాలని తెలిపారు.

రుణాలు రెన్యువల్ చేసుకోవాలి

అట్లూరు : రైతులు తీసుకున్న పంట రుణాలు సకాలంలో రెన్యువల్ చేసుకుని వడ్డీరాయితీ పొందాలని సహకార పరపతి సంఘం అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్‌రెడ్డి, సీఈఓ కె.గుర్రయ్య పేర్కొన్నారు. అట్లూరు సహకార పరపతి సంఘంలో జరుగుతున్న కంప్యూటరీకరణ ప్రక్రియను ఆయన సోమవారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే వచ్చే వడ్డీ రాయితీపై వివరించాలన్నారు.

డీవైఎఫ్ఐ డైరీ ఆవిష్కరణ

ప్రొద్దుటూరు : డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 డైరీని సోమవారం ఎస్ఆర్ఐటీ చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి ఆవిష్కరించారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు డేవిడ్ రాజ్ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారానికి విశేష స్పందన


గోపవరం : ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధ


బద్వేలు అర్బన్ : ఓటర్లను అభ్యర్థిస్తున్న యువ నాయకుడు ఆదిత్యరెడ్డి

- ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధకు ఘన స్వాగతం పలికిన ప్రజలు

గోపవరం : మండల పరిధి గోపవరం గ్రామ పంచాయతీలోని సంగసముద్రం, చిన్నగోపవరం గ్రామాల్లో సోమవారం సాయంత్రం నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారానికి అనూహ్య స్పందన లభించింది. ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ఇంటింటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వంలో ఇప్పటి వరకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఏ మేరకు లబ్ధి చేకూరిందో అడిగి తెలుసుకుంటూ మరోసారి ఆశీర్వదించి ఎమ్మెల్యే డాక్టర్ సుధను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కులం, మతం తేడా లేకుండా పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి ఇంటింటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, మరోసారి జగన్ మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గోపవరం సచివాలయం పరిధిలో దాదాపు రూ.22 కోట్లకు పైగా అర్హులైన లబ్ధిదారులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా వారి ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయడం జరిగిందన్నారు. 1275 కుటుంబాలు ఉంటే 1250 కుటుంబాలకు వివిధ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని ప్రజలకు వివరించారు. ఇంత మంచి పరిపాలన అందిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలిచి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

త్వరలో జరగబోయే ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు సుధాకర్‌రెడ్డిలు పేర్కొన్నారు. చిన్నగోపవరంలోని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి నివాసంలో బూత్‌కన్వీనర్లు, కో కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 18 బూత్‌లకు సంబంధించి ఎప్పటికప్పుడు బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసేలా ఓటర్లను అభ్యర్థించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసానిఆదిత్యరెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పుల్లయ్య, ఎంపీటీసీ సరస్వతి, సర్పంచ్‌లు వెంకటలక్షుమ్మ, రాధాక్రిష్ణారెడ్డి, లక్ష్మీదేవి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

బద్వేలు అర్బన్ : అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేసి మేలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు దేవసాని ఆదిత్యరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో గల ఆంజనేయనగర్, కొండారెడ్డివీధి, నాగభూషణంవీధి, కొలిమివీధిలలో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరిస్తూ ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, కుడా చైర్మన్ గురుమోహన్, పౌర సరఫరాల సంస్థ కార్పొరేషన్ డైరెక్టర్ సుందర్‌రామిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింగమాల వెంకటేశ్వర్లు, ఆయా వార్డుల కౌన్సిలర్లు చెవులవెంకటేశ్వర్లు, ఓబుల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, రమేష్‌బాబు, నాగేశ్వర్ రావు, రమణారెడ్డి, సాంబశివారెడ్డి, మౌలాలి, సుబ్బరాజు, రజిని, ఆయా వార్డుల ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

కళలను ఆదరించాలి


నటరాజును సన్మానిస్తున్న ఏసీ, ఆలయ చైర్మన్

ప్రొద్దుటూరు కల్చరల్ : కళలు, కళాకారులను ఆదరించాలని అగస్త్యేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో అన్నమయ్య కళాపీఠం ఆధ్వర్యంలో హరికథా సప్తాహం సోమవారం ముగింపు సమావేశం నిర్వహించారు. చైర్మన్, ఏసీ శంకర్ బాలాజీ తిరుపతికి చెందిన జయంతి సావిత్రి భాగవతారాణిని, మృదంగం విద్వాంసుడు నటరాజుతోపాటు పలువురు కళాకారులకు పూలమాల వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సావిత్రి భాగవతారాణి శివపార్వతుల కల్యాణం హరికథ గానం అందరిని అలరించింది. కార్యక్రమంలో అన్నమయ్య కళాపీఠం వ్యవస్థాపకుడు యడవల్లి రమణయ్య భాగవతార్, ఆలయ కమిటీ సభ్యులు మల్లికార్జున శెట్టి, వెంకటసుబ్బయ్య, ఎక్స్‌అఫిషియో మెంబర్ మహేశ్వరశర్మ, శైవాగమ వేద పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకటేష్ శర్మ, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

నేటి నుంచి సుందరకాండ సప్తాహ పారాయణం

స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం నుంచి సోమవారం వరకు గండ్లూరు వీరప్రతాప్‌రెడ్డి, లక్ష్మీదేవి ఆధ్వర్యంలో హనుమాన్ సేవక్ డాక్టర్ పోలాప్రగడ శ్రీనివాస్ స్వామిజీ ఆధ్వర్యంలో సుందరకాండ సప్తాహ పారాయణం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి తెలిపారు. రోజూ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8.30 వరకు ఈ కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. 11న సోమవారం ఉదయం 10.45 గంటలకు సీతారాముల కల్యాణం ఉంటుందని, భక్తులు పాల్గొనాలని కోరారు.

మేము, మా బూత్ సిద్ధం


సోమిరెడ్డిపల్లెలో మేము సిద్ధం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ, పార్టీ మండల అధ్యక్షుడు

బ్రహ్మంగారిమఠం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు బ్రహ్మంగారిమఠం మండలంలో సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు మేకల రత్నకుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో మేము సిద్ధం, మాబూత్ సిద్ధం అనే నినాదంతో సోమిరెడ్డిపల్లె పంచాయతీ 1, 2, 3 గ్రామ సచివాలయాల పరిధిలో ప్రజల వద్దకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో ఈ రోజు ప్రజల వద్దకు వెళ్లి మాకు ఓటు వేయాలని అడుగుతున్నామన్నారు. ఇందుకు మేము సిద్ధం, మా బూత్ కూడా సిద్ధంగా ఉందని తెలుపుతున్నామన్నారు. ఇందులో ప్రతి కార్యకర్త పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బూత్ కన్వీనర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్లు జోగయ్య, సుబ్బరాజు, మండల రజక సంఘం అధ్యక్షుడు గురుమూర్తి, మత్స్య సంఘం నాయకుడు సోమయ్య, సోమిరెడ్డిపల్లె పంచాయతీ వైఎస్సార్ సీపీ నాయకులు డోజర్ సిద్దారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, ఎల్లటూరి చిన్నమల్లారెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి


రాజుపాళెం : విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేస్తున్న అంబవరం ప్రభాకర్‌రెడ్డి


రాజుపాళెం : విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలని జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. రాజుపాళెంలో జెడ్పీ హైస్కూల్‌లో సోమవారం మండలంలోని పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల నుంచి 400 మంది విద్యార్థులకు పది పరీక్షలపై సంసిద్ధంలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సమాజంలో ఉన్నత స్థానం సాధించాలంటే నమ్మకం, ఆత్మవిశ్వాసం, ధైర్యం ఉండాలన్నారు. అనంతరం పది పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు. అనంతరం అంబవరం ప్రభాకర్‌రెడ్డిని ఎంఈఓలు, ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓలు క్రిస్టఫర్, రామస్వామిరెడ్డి, హెచ్ఎంలు వేలంగి కుమార్, నాగేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి వితరణ

బద్వేలు అర్బన్ : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సోమవారం అబ్దుల్‌కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ ఎం.క్రిష్ణ మాట్లాడుతూ విద్యార్థులు దాతలు అందించిన సహకారాన్ని అందిపుచ్చుకుని కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.వెంకటసుబ్బారెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ గంగిరెడ్డి, సభ్యులు వెంకటసుబ్బరాజు, బ్రహ్మానందరెడ్డి, విశ్వనాథరెడ్డి, రాజమోహన్‌రెడ్డి, నవీన్, రమేష్, ఉపాధ్యాయులు సుభాష్‌చంద్రారెడ్డి, రామచంద్రారెడ్డి, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

కాశినాయన : మండల కేంద్రమైన నరసాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 57 మంది విద్యార్థులకు ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ యు.సుబ్రమణ్యం ఉచితంగా పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు కొండుశెట్టి, నాగరాజు, శ్రీనివాసులు, ఎస్టీయూ నాయకులు వాకాచంద్రశేఖర్, సుబ్బారెడ్డి, రవీంద్రబాబు, బాలఓబయ్య, ప్రదీప్, వెంకటసుబ్బారెడ్డి, రాజగోపాల్, నారాయణ, ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికల బందోబస్తుకు సన్నద్ధం కావాలి


మాట్లాడుతున్న డీఎస్పీ మురళీధర్

ప్రొద్దుటూరు క్రైం : త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికలకు అందరూ సన్నద్ధం కావాలని డీఎస్పీ మురళీధర్ తెలిపారు. సోమవారం సాయంత్రం సబ్ డివిజన్‌లోని పోలీసు అధికారులు, సిబ్బందితో డీఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధుల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాలు, వార్డుల్లో జరిగే సంఘటనలను ఎప్పటికప్పుడు ఆయా స్టేషన్‌ల అధికారులకు తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

చాపాడు : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల విధుల పట్ల ఉద్యోగులందరూ అప్రమత్తంగా ఉండాలని మండల అభివృద్ధి అధికారి మహబూబ్ బీ, తహసీల్దారు భూషణం పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో సోమవారం సార్వత్రిక ఎన్నికల విధులపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, మహిళా సంరక్షణ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

జగన్ జనం బాట.. బాబు పొత్తుల వేట



ప్రొద్దుటూరు : జగనన్న ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలతో ఎమ్మెల్యే రాచమల్లు, అధికారులు , రాజుపాళెం : ఓట్లు వేయాలని కోరుతున్న రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనం కోసం రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. మరో వైపు చంద్రబాబు మాత్రం పొత్తుల కోసం జనసేన, బీజేపీ, ఇతర పార్టీల వద్దకు పరుగెత్తుతున్నారని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో సోమవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు ఇంటింటికీ తిరిగి ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం గడపగడపకు సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధిని అందించిందన్నారు. మనబడి నాడు-నేడు, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు ప్రజలు మరువలేనివని అన్నారు. ఈ వార్డు ప్రజలకు రూ.30 కోట్లకుపైగా సంక్షేమ పథకాలను అందించినట్లు తెలిపారు. జనమంతా జగన్ వెంటే ఉన్నారని, మాలాంటి నాయకులు ఉన్నా లేకున్నా ఆయన విజయానికి ఢోకా ఉండదన్నారు. పార్టీ వదలి వెళ్లిన వారికి, ప్రతిపక్ష పార్టీలకు ఘోర పరాభవం తప్పదని తెలిపారు. స్థానిక నాయకులు ఏ కష్టం వచ్చినా ప్రజలకు అందుబాటులో ఉండి పరిష్కరిస్తున్నారని తెలిపారు.

పీకే మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదు

ఎన్నికల వ్యూహ కర్త ప్రశాంత్ కుమార్(పీకే) మాటలను పట్టించుకోవల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయకుండానే జగన్ ప్రభుత్వం రాదని ఎలా చెబుతారన్నారు. దేశంలోని అన్ని సర్వేలు జగన్ పార్టీ అధికారంలోకి వస్తుందని చెబుతుంటే, పీకే అందుకు విరుద్ధంగా మాట్లాడుతున్నారన్నారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి చాంద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ డైరెక్టర్ చింతకుంట శశిధర్‌రెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ ఆయిల్ మిల్లు ఖాజా, మాజీ కౌన్సిలర్ పాతకోట కృష్ణవేణి, రాచమల్లు రాఘవేంద్రారెడ్డి, పద్మశాలీయ సేవా సంఘం పట్టణాధ్యక్షుడు అగ్గారపు శ్రీనివాసులు, ఆసిఫ్, కరీముల్లా, అమీర్ హంజా, సయ్యద్ సలీం, షబ్బీర్, మార్కెట్ దాదాపీర్, ఖాసీం, నాయకులు పాల్గొన్నారు.

రేపు జగనన్న రిజిస్ట్రేషన్ ఇళ్ల స్థలాల పంపిణీ

జగనన్న కాలనీలకు సంబంధించిన ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సభాభవనంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రొద్దుటూరు చరిత్రలో ఎన్నడూ ఇంత పెద్ద ఎత్తున ప్రభుత్వం ఇళ్ల పట్టాలను పంపిణీ చేయలేదన్నారు. ఇళ్ల స్థలాల కొనుగోలు కోసం ప్రభుత్వం రూ.200 కోట్లు వెచ్చించి 500 ఎకరాలను కొనుగోలు చేసిందన్నారు. మీనాపురం, బొల్లవరం, సోములవారిపల్లె జగనన్న కాలనీల్లో 20 వేలకుపైగా ఇళ్లు నిర్మిస్తున్నారని, వీటిలో ఇప్పటి వరకు 13 వేల ఇళ్ల పట్టాలను రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. పదేళ్ల తర్వాత ప్రభుత్వం ఇచ్చిన ఇంటిని అమ్ముకునే హక్కును కల్పించిందన్నారు. బ్యాంకులో మార్ట్‌గేజ్ చేసుకోవచ్చునన్నారు. అమృతానగర్ కంటే పెద్ద మొత్తంలో ఇక్కడ భూమిని సేకరించారన్నారు. ఉత్సవంలా జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తహసీల్దార్ విద్యాసాగర్, వీఆర్‌ఓలు, మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

రాజుపాళెం : జగనన్న పాలనలో గ్రామాలను అభివృద్ధి చేయడంతోపాటు ప్రజల కష్ట సుఖాలు తెలుసుకుని వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సోదరుడు రాచమల్లు కిరణ్ కుమార్‌రెడ్డి ఓటర్లను కోరారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సాయంత్రం మండలంలోని కూలూరు, ఉప్పలపాడు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మొండెం శ్రీధర్, వైఎస్సార్‌సీపీ నాయకులు పెద్దిరెడ్డి సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, సుధీర్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, జ్ఞానానందం, రామకృష్ణ, తిరుపతయ్య, సురేంద్రబాబు, నాగేష్, ఉప ఎంపీపీ నారాయణరెడ్డి, మండల కన్వీనర్ రాజారాంరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రమణారెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.